
Volume VII - Issue VI
June 2024

UESI

తెలంగాణ

# విద్యార్థి వెలుగు



## వినయం

పాదములు పట్టుకునేంతగా...

సంపాదకీయం

# వినయం

"Humility is not thinking less of yourself but thinking of yourself less" - C.S. Lewis

యేసు తన శిష్యుల పాదాలను కడగడం క్రైస్తవ విశ్వాసంలో వినయం, సేవకు శక్తివంతమైన చిహ్నం. యేసుక్రీస్తు ఒక సేవకునిగా చివరి భోజనానికి ముందు తన శిష్యుల పాదాలను కడుగుతాడు. పురాతన కాలంలో అతిథుల కోసం సేవకులు సాధారణంగా చేసే ఈ చర్య, క్రైస్తవ జీవితంలో వినయం మరియు సేవ యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెబుతుంది. ఈ సేవా కార్యాన్ని చేయడానికి వంగి, యేసు వినయం యొక్క విలువను మరియు ఇతరులకు నిస్వార్థంగా సేవ చేయాలనే పిలుపును ఉదహరించాడు. అంతేకాకుండా, తన శిష్యులు అనుకరించటానికి శక్తివంతమైన మాదిరిని ఉంచాడు.

వినయానికి చిహ్నం మాత్రమే కాకుండా, యేసు తన శిష్యుల పాదాలను కడిగిన చర్య నాయకత్వం మరియు సేవకత్వం ఏలా ఉండాలో తెలియజేస్తుంది. నాయకత్వం తరచుగా శక్తి, అధికారం మరియు ఆధిపత్యంతో ముడిపడి ఉన్న ప్రపంచంలో, నిజమైన నాయకత్వం వినయపూర్వకమైన సేవ మరియు త్యాగపూరిత ప్రేమతో ఉంటుందని చూపించాడు. తన శిష్యుల పాదాలను కడగడం ద్వారా, నాయకత్వమంటే అదుపు చేయడం లేదా గుర్తింపు పొందడం కాదు, ఇతరులకు వినయం, కరుణ మరియు నిస్వార్థంతో సేవ చేయడం అని యేసు వారికి బోధించాడు. సేవకుని హృదయంతో నడిపించడానికి మరియు వ్యక్తిగత ఆశయం లేదా హెూదా కంటే ఇతరుల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడానికి వారిని ప్రేరేపిస్తుంది.

ఇంకా, యేసు తన శిష్యుల పాదాలను కడిగే చర్య సామాజిక బేధాలను తుంచివేయడంలో మరియు వ్యక్తుల మధ్య సమానత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఆ కాలపు సాంస్కృతిక సందర్భంలో, పాదాలను కడగడం అనేది అత్యల్ప స్థాయి వ్యక్తులకు కేటాయించబడిన ఒక చిన్న పనిగా పరిగణించబడింది. ఈ పనిని స్వయంగా చేయడం ద్వారా, మొదట్లో ఈ చర్యను ప్రతిఘటించిన పేతురుతో సహా తన శిష్యుల పాదాలను కడగడం ద్వారా, దేవుని దృష్టిలో వ్యక్తులందరి సమాన విలువను మరియు గౌరవాన్ని నొక్కి చెప్పాడు.

యేసుప్రభువు చూపిన మాదిరి ఈ ప్రపంచానికి, సర్వ మానవాళికి ఆదర్శం. ఆయన చూపిన మాదిరిని మనం అనుసరించాలి. ఇటివల ముగిసిన సియంటిసిలో విద్యార్థుల పాదాలు కడిగినప్పుడు గొప్ప అనుభూతి కలిగింది.

"క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను" (ఫిలిప్పీ 2:5-7).

దేవుని స్వరూపము కలిగిన యేసుప్రభువే అంతగా తగ్గించుకుంటే మనం ఎంతగా తగ్గించుకోవాలి?

"తన్ను తాను హెచ్చించుకొను ప్రతివాడును తగ్గింపబడును; తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడునని చెప్పెను" (లూకా 14:11).

వినయం కలిగియుండడానికి కొన్ని సూత్రాలు:

1. నీ గురించి నీవు వీలైనంత తక్కువ మాట్లాడు
2. నీ తప్పులు ఎవరైనా చెబితే అంగీకరించు
3. ఇతరుల తప్పులను వీలైనంత తర్వగా క్షమించి మరిచిపోవాలి.

చాలా కుటుంబాలలో, సంఘాలలో, పరిచర్యలలో కలహాలకు కారణం వ్యక్తుల మధ్య గర్వం, క్షమించలేకపోవడమే. వినయమే ఉంటే ఈ గొడవలు ఉండవు. కాబట్టి, దేవునిలో ఎదుగుచూ వినయం కలిగి జీవిద్దాం.

– దాసరి రాజేష్, స్టేట్ సెక్రటరీ

# విద్యార్థి వెలుగు

UESI తెలంగాణ

Volume VII - Issue VI, June 2024

A publication of the UESI Publication Trust, Telangana Branch


## విషయ సూచిక


| | |
|---|---|
| పాదములు కడుగుడి | 4 |
| తగ్గింపు హెచ్చింపునకే | 8 |
| మాదిరికరముగా జీవించిన విద్యార్థులు మరియు పట్టుభద్రులు | 11 |
| జార్జ్ రాబర్ట్ క్రో | 14 |
| Identity Crisis | 17 |
| ఆ నలుగురు | 22 |
| నిర్ణయం నీదే! | 25 |
| Understanding Drug Use Among Students | 27 |



## EDITORIAL BOARD

Editor and Publisher:

Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:

Mr. K. John Bhushanam, Hyderabad

Litt.Dept.Sec.: Mr.V Rajendra Prasad, Hyderabad

**Members:**

Mrs. P. Ruth Vinay, Rangareddy

Mr. S. Simon, Hyderabad

Mrs. P. Raja Kumari, Hyderabad


## UESI-TS Account Details

Name - UESI-TS

Bank - State Bank of India

A/C No - **35233350086**

Branch - Bowrampet

IFSC code - SBIN0020437

Kindly inform the office after depositing amount Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST

Bank - Canara Bank

A/C No - **0624101037187**

Branch - East Maredpally, Secunderabad

IFSC code - CNRB0000624

Kindly inform the office after depositing amount Ph. 8985482388

**Note:This account is only for VV & Literature purchases**

## JULY THEME: CALLED TO SERVE

రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు ప్రతి నెల **10వ తారీఖు లోపల** editorvv2018@gmail.com కు పంపించగలరు.

## పాఠకుల స్పందన ...

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ...** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## విజ్ఞప్తి

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు రక్షకుడు, ప్రభువునైన యేసుక్రీస్తు నామములో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ క్రింది విషయాలు గమనించాలని కోరుతున్నాము.

1. అడ్రస్ మారినా, మ్యాగజైన్ రాకపోయినా, నూతన సబ్ స్క్రిప్షన్, రెన్యువల్ కొరకు ఆఫీస్ స్టాఫ్ బ్రదర్ డి. సాయి (79933 97630) ను సంప్రదించగలరు.

2. విద్యార్థి వెలుగు పోస్టల్ అవాంతరాలు లేకుండునట్లు, అందరూ చదివి ఆత్మీయ మేలు పొందేటట్లు భారంగా ప్రార్థించండి, ప్రోత్సహించండి.

- విద్యార్థి వెలుగు ఎడిటోరియల్ బోర్డ్

## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)**

విద్యార్థులకు - రూ. 150/-

గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-


**హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**

విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-

**సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**

ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-

SCAN THE QR CODE TO SUBSCRIBE VIDYARTHI VELUGU MAGAZINE



# పాదములు కడుగుడి

## ఒకరివి ఒకరు

'ఆ తమ్ముడు' చాలా ఎక్కువగా మాట్లాడు తున్నాడు అన్న. నిన్న గాక మొన్న నేను తమ్ముని్న సహవాసానికి పరిచయం చేసాను. నేను ఎంత సీనియర్ మెంబర్‌ని మీకు తెలుసు కదా అన్నా. అయిన కనీసం నా అనుభవానికి గౌరవం ఇవ్వని వాడు కమిటీ మెంబర్‌గా ఎలా పని చేస్తాడు అన్న ... అంటూ ఫోన్‌లో చాలా గట్టిగా, కోపంగా మాట్లాడుకుంటూ ఇంటి లోపలికి, ఇజియఫ్ కమిటీ మీటింగ్ నుండి వస్తున్న మనోహర్‌ని చూసి తన భార్య 'గ్రేస్' ఒకింత ఆశ్చర్యానికి గురయ్యింది.

అభిషేక్ అన్నతో, మనోహర్ పది నిమిషాల పాటు తన బాధనంతా పంచుకున్నాడు. మనోహర్‌కి కోపం తగ్గిన తర్వాత విషయాలు కనుక్కుందామని, గ్రేస్ అంట్లు తోముకుంటూ తన పని తాను చేసుకుంటుంది.

ఇంతలో మరో 10 నిమిషాల తర్వాత గ్రేస్! "భోజనం పెట్టు" అనే మాటకి, భోజన ఏర్పాట్లు చేసింది. "పిల్లలు అప్పుడే పడుకున్నారేంటి?" అంటూనే ప్రార్థన చేసుకోకుండానే మనోహర్ భోజనం తినటం స్టార్ట్ చేశాడు. భోజనం తినేంత వరకు గ్రేస్ కూడ మౌనంగానే ఉంది.

గ్రేస్ కొద్ది సేపటికి కుటుంబ ప్రార్థనకు చాప, గీతావళి, బైబిల్స్ సిద్ధం చేసింది. మనోహర్‌కి కుటుంబ ప్రార్థనకు వచ్చే మనస్సు లేదని గ్రేస్‌కి అర్థమయ్యింది. అయినప్పటికీ, అలా వదిలి పెట్టడం ఇష్టం లేక, వెళ్ళి భర్త ప్రక్కన కూర్చొని 'ఏమైందండి' అంటూ అడిగింది.

'ఏమీ లేదులే, నీకు చెప్పిన అర్థంకాదులే' అంటూ సమాధానం దాటవేశాడు. కొద్ది సేపటికి 'అది కాదు గ్రేస్' అంటూ ఇలా మొదలు పెట్టాడు...

కృపారావు తమ్ముడు ఉన్నాడు కదా. అసలు తన అనుభవం ఎంత, తన ఉద్యోగం ఏమిటి, తన చదువు ఎంత, నేను కదా తమ్ముడిని ఇయుకు పరిచర్యకు పరిచయం చేసింది. నేను విద్యార్థిగా

ఉన్నప్పటి నుండి ఇయు పరిచర్యలో ఉన్నాను. తమ్ముడు, నిన్న గాక మొన్న 3 సం॥ నుండి పరిచర్యలో ఉన్నాడు.

కమిటి మీటింగ్‌లో నేను చెప్పిన మాటను లెక్క చెయ్యడు. నా నిర్ణయాన్ని అసలు లెక్కలోనికి తీసుకోవటం లేదు. ఏదో అన్ని తెలిసినవాడిలా మాట్లాడుతున్నాడు. నాకు తెలియని పరిచర్యనా? నాకు తెలియని పాలసీలా?... అంటూ తన మనస్సులో బాధనంతా, కోపమంతా పంచు కున్నాడు.

గ్రేస్, అంత వినిన తర్వాత, అవునా? అంటూ, ఇంతకి ఏ నిర్ణయాన్ని ఒప్పుకోలేదు అంటూ ఆరా తీసింది.

ఇంతలో మనోహర్ ఎవరికో ఫోన్ చెయ్యటానికి ప్రయత్నం చేస్తున్నాడు, కాని ఫోన్ కలవటం లేదు.

గ్రేస్, మరల అడగడంతో, మనోహర్, 'అదే, గుడ్‌నెస్ ఆఫ్ గుడ్ ఫ్రైడే" ప్రోగామ్‌కి నేను చెప్పిన స్పీకర్‌ని వద్దంటున్నాడు, నేను చెప్పిన మీటింగ్ హాల్ వద్దంటున్నాడు... అలా నేను ఏమి చెప్పిన వినే మనస్సు కన్పించడం లేదు. అసలు తమ్ముడు ఇయు బ్యాక్ గ్రౌండ్ కాదు, ఏదో మా కాలేజిలో భక్తిగల క్రైస్తవుడనే కదా మనం ఇజియఫ్‌కు పరిచయం చేసింది.

ఇప్పుడేమో పెద్ద ఇజియఫ్‌కు ప్రెసిడెంట్‌నని ఫీల్ అవుతున్నాడు. నా బాధ ఏమిటంటే, నా అనుభవం, నా ఎక్స్‌పోజర్, నా పరిచర్య ఇవన్ని తమ్ముడు కృపారావుకి గుర్తుకు రావాలి కదా?...

ఏదో ఎక్కువగా మాట్లాడుతూ, నన్ను తక్కువ చేస్తున్నాడు. ఏమి అనుకుంటున్నాడు అసలు... చెప్తాను. పెద్దవారితో మాట్లాడి విషయం తేల్చుకుంటాను... అంటూ మంచి నీళ్ళకై లేచి వెళ్ళాడు.

కాసేపటికి, గ్రేస్, 'సరేనండి', ఇప్పుడు ఆ సంగతి కాస్త ప్రక్కన పెట్టండి. కుటుంబ ప్రార్థన చేసుకుందాము రండి అంటూ మనోహర్‌కు కొంత నచ్చ చెప్పి, ప్రార్థనకై కూర్చున్నారు. గీతావళి నుండి ఒక పాట పాడారు. ప్రార్థనకై ఆరోజు బైబిల్ పాఠం యెహాను 13వ అధ్యాయం. కుటుంబ ప్రార్థనలో మనోహర్ కొంచెం ఇబ్బందిగానే కూర్చున్నాడు. ఏదో ఆలోచనలో ఉన్నాడు. అయినప్పటికి గ్రేస్ పట్టుబట్టి మనోహర్ చేత వాక్యం చదివించింది. ఆ రోజు వాక్యం చెప్పాల్సిన వంతు గ్రేస్‌ది. యోహాను సువార్త 13వ అధ్యాయం 1 వచనం నుండి 20 వచనాలు వరకు ఇద్దరు కలిసి ఆలోచించారు.

గ్రేస్, ఇలా చెప్పడం ప్రారంభించింది. (వాక్యం ద్వారా తనతో, మనోహర్‌తో దేవుడు మాట్లాడాలని మనస్సులోనే ప్రార్థన చేసుకుంది).

### 1. ఆయన ఎరిగినవాడై యుండెను

తండ్రి, సమస్తము తన చేతికి అప్పగించెనని, దేవుని యొద్ద నుండి బయలు దేరి వచ్చానని, బోధకుడినని, ప్రభువునని, దేవుని యొద్దకు వెళ్ళవలసి యున్నదని, పస్కాకు ముందే తన గడియ వచ్చిందని, తనను అప్పగించువాడైన ఇస్కరియోతు యూదాను ఎరిగిన వాడై...

'నేను' అంటూ కాళ్ళు పైకి ఎత్తి కూర్చోగలడు, శిష్యులతో ఏదైన పని చేయించగలడు, తన మాట నెగ్గించు కోగలడు. కాని మన ఆలోచనలకి, అభిప్రాయాలకు ఆమడ దూరంలో ఉంది ఆయన చేసిన పని. ఆయన చేసిన పని 'నేను' అనే దానికి సమాధి కట్టింది.

### 2. ఆయన చేసిన వాడై యుండెను

తన హెూదాను, ఆధిక్యతలు అవతల పెట్టి
తన దర్పమును, దర్జాను ప్రక్కకు నెట్టి

* తన పై వస్త్రము అవతల పెట్టినాడు
* తువాలును తన నడమునకు తానే కట్టు కున్నాడు
* పళ్లెములో నీళ్ళు పోసుకొన్నాడు
* మురికిగా ఉన్నా, గోళ్ళు పెరిగి ఉన్నా సరే... శిష్యుల పాదములను పట్టుకుని కడిగాడు
* తువాలుతో తానే తుడిచాడు

నిజమైన నాయకత్వమును మనకు చూపెట్టి, లోకానికి మాదిరిని చూపెట్టిన మహెూన్నతుడైన దేవుడు... మహా సంఘటన...



## పాదములు పట్టుకునేంతగా... ఎంత గొప్ప దేవుడు. ఎంత గొప్ప మాదిరి

ఒక మాటలో చెప్పాలంటే, "ఆయన అంత ఎరిగినవాడై యుండి, శిష్యుల పాదములను కడిగినాడు, తుడిచినాడు".

**3. ఆయన ప్రేమను చూపెట్టిన వాడై యుండెను**

తనవారిని ప్రేమించెను, తనవారిని సంపూర్ణముగా, అంతము వరకు ప్రేమించెను. ఉదాహరణకు...

* పేతురు ఆయన ఎవరో నాకు తెలియదని 3 సార్లు అబద్ధమాడతాడని తెలిసి
* అర్ధాంతరముగా వదలి వెళ్ళి పోతాడని తెలిసి
* మరల చేపలు పట్టుటకు వెనక్కి వెళ్ళిపోతాడని తెలిసి... పేతురును ప్రేమించెను

అలాగే,

* ఆయనను అప్పగిస్తాడని తెలిసి
* ముద్దు పెట్టి, శుభమని చెప్పి మరీ అప్పగిస్తాడని తెలిసి
* 30 వెండి నాణెములకు (అరకేజీ వెండి) అమ్మి వేస్తాడని తెలిసి
* పాదములు పట్టుకునేంతగా... ఇస్కరియోతు యూదాను ప్రేమించెను.

ఎంత గొప్ప దేవుడు.

ఎంత గొప్ప మాదిరి కదండీ...

అంటుండగానే కరెంట్ పోయింది.

మనోహర్ అప్పటికే దేవుని వాక్యం ద్వారా సంధింపబడ్డాడు. నిజమే! గ్రేస్, ఎంత గొప్ప దేవుడు, ఎంత గొప్ప మాదిరి చూపించాడు... అంటూండగానే, గ్రేస్ వెళ్ళి క్రొవ్వొత్తి ముట్టించుకోని వచ్చింది.

నిద్రపోతున్న పిల్లలకు దోమలు కుట్టకుండా చార్జింగ్ ఫ్యాన్ పెట్టడం కోసం మనోహర్ వెళ్ళాడు.

కొద్ది సేపటికి క్రొవ్వొత్తి వెలుతురులోనే, పైన చెప్పుకున్న వాక్యపు వెలుగులో మిగతా వచనాలు చూడ మొదలు పెట్టారు.

ఏమండి, ఇలా ఆలోచన చేద్దాము. మన ఇయు సహవాసములో,

- యాక్టివ్ గ్రాడ్యుయేట్నని, సీనియర్ గ్రాడ్యుయేట్నని
- ప్రభుత్వ ఉద్యోగినని, సాఫ్ట్వేర్ ఉద్యోగినని
- విద్యార్థి దశ నుండి ఇయులో ఎదిగినవాడినని
- చాలా ఎక్కువ పరిచర్య చేసినవాడినని
- మంచి స్పీకర్నని, కౌన్సిలర్నని
- వాక్యం బాగా తెలిసిన, చెప్పగల్గినవాడినని
- కమిటి మెంబర్ని, సెక్రెటరీని, కోఆర్డినేటర్నని

అన్ని తెలిసి మనం ఇలాంటి పని చెయ్య గలమా? ఇంత అనుభవం ఉన్న మనం ఇంతగా తగ్గగలమా?

ఇలా చెప్పుకుంటూపోతే, అంతా తెలిసినవారము అనుకుంటున్నా మనం ఇంకా ఏమి సాధించాలని పెత్తనంచెయ్యాలి, మాట నెగ్గించుకోవాలి, పట్టింపులకు పోవాలి, సాధించి, విసిగించి, ఏడిపించాలి?

"మన సహవాసాలలో ఇలాంటి మాదిరి కన్పించాలి. దానికి మీరు మొదటి వ్యక్తి కావాలి" అని నా ప్రార్థన అంటూ గ్రేస్ కన్నీరుతో తన మాటలు ముగించింది.

"ఒకరి పాదములు ఒకరు కడుగవలసినదే" అంటూ కన్నీరు తుడుచుకున్నది. అటువంటి మాదిరికి మనం నాంది కావాలంటూ లేచి ఏడుస్తున్న పాపను ఎత్తుకోని వచ్చి కూర్చుంది.

చివరికి మనోహర్ ప్రార్థనతో కుటుంబ ప్రార్థనను చాలా తృప్తిగా ముగించుకున్నారు. చివరి ప్రార్థనలో, మనోహర్ "తన తప్పును ఒప్పుకుంటు, వాక్యపు వెలుగులో తనను తాను సరి చేసుకోని దేవునితో సమాధానపడడం" గ్రేస్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఆ

రాత్రి దేవునికి కృతజ్ఞతలు చెప్పి చాలా సంతోషంగా నిద్రపోయారు.

మరుసటి రోజు హెూలీ సెలవు కాబట్టి మనోహర్ ఇంకా నిద్ర లేవలేదు. గ్రేస్, ఉదయాన్నే లేచి తన క్వయిట్ టైంని ముగించుకుని వంట మొదలు పెట్టింది.

ఇంతలో ఫోన్ మ్రోగింది. ఇంత ప్రొద్దునే ఎవరబ్బా! అంటూ ఫోన్ చూడగానే కృపారావు తమ్ముడు.

గ్రేస్‌కు, మనోహర్‌కు కృపారావు మొదట నుండి తెలుసు. వీరి ద్వారానే ఇయుకు కృపారావు పరిచయమయ్యాడు. వీళ్ళ ఇంటికి చాలా సార్లు వచ్చేవాడు. వీళ్ళలో చక్కటి పరిచయమే ఉంది. మనోహర్ కాలేజీలోనే పని చేస్తాడు.

'గుడ్ మార్నింగ్ తమ్ముడ్', బాగున్నావా అని గ్రేస్ అడిగింది. "బాగున్నాను, అక్కా! మీరు ఎలా ఉన్నారు, పిల్లలు ఎలా ఉన్నారు" అని కృపారావు అడిగాడు.

బాగున్నాము, తమ్ముడు! ఏంటి, ఇంత ప్రొద్దునే ఫోన్ చేశావు? ఏమిటి సంగతులంటూ అడగ సాగింది గ్రేస్.

"ఏమి చెప్పమంటావు అక్కా, నిన్న మీటింగ్‌లో మనోహర్ అన్న ఎక్కువగా మాట్లాడారు. ప్రతిసారి ఆయన చెప్పిన మాటనే వినాలంటారు. ఇక్కడ మేము కమిటీగా ఉండటం ఎందుకు? అన్ని అన్న చెప్పినట్లే జరగాలంటారు. మేము తక్కువనా!

ఇఙియఫ్ ప్రెసిడెంట్‌ని అని కూడ ఆలోచించటం లేదు. ఎప్పుడు ఆయన పంతమే నెగ్గాలంటారు. ఏమిటి అక్కా! ఇది అసలు ఏమి బాగాలేదు. కొంచెం మీరైనా చెప్పండక్కా" అంటూ ఐదు నిమిషాలు మాట్లాడినాడు.

అంతలో గ్రేస్ "చూడు కృపారావు తమ్ముడు! రాత్రి కుటుంబ ప్రార్థనలో అన్న దేవునితో సమాధాన పడ్డాడు. తన తప్పు తెలిసికొని దేవుని దగ్గర పశ్చాత్తాపపడ్డాడు. ఉదయాన్నే నీకు ఫోన్ చేసి, కుదిరితే నీ దగ్గరికి వచ్చి క్షమాపణ అడగాలని నిర్ణయించు కున్నారు." ఇంతలో నువ్వే ఫోన్ చేశావు. రాత్రి దేవుడు మాతో యోహాను 13 అధ్యాయం ద్వారా మాట్లాడినాడు. మేము సంతోషంగా అంగికరించి, నెమ్మది పొందినాము. నీతో కొన్ని మాటలు చెప్పాలని ఉంది, తమ్ముడు!

"ఈ పదవులు, పద్ధతులు, పట్టింపులు ఏవి కూడ పరిచర్య ఫలవంతమవ్వటానికి పనికిరావు. ఎవరికి వారే గొప్పవారమనుకుంటూ పరిచర్య చేస్తే పతనమవ్వడం తప్ప ఫలవంతమవ్వదు, పురోభివృద్ధి లోనికి రాదు."

అయినా,

పని దేవునిది,

పెత్తనం దేవునిది,

ఫలితం దేవునిది.

మనము కేవలం ఆయన "పని ముట్లము".

ఎవరిమైనా ఆయన చేత పనిలో వాడబడాల్సిందే. ఆయన వాడుకోకపోతే ఫలితముండదు. పదవి ఏదైనా ఫలితముండదు కదా! తమ్ముడు.

అయిన సహవాసములో,

**ఒకరిని ఒకరు గౌరవించుకోవటం**

**ఒకరిని ఒకరు ప్రేమించు కోవటం**

**ఒకరిని ఒకరు సరి చేసుకోవటం**

**ఒకరిని ఒకరు ప్రోత్సాహించుకోవటం**

**ఒకరిని ఒకరు హెచ్చరించుకోవటం**

**ఒకరిని ఒకరు భరించుకోవటం**

**ఒకరిని ఒకరు అంగీకరించుకోవటం ...**

"ఒకరి పాదములు ఒకరు కడిగేంతగా" తగ్గించు కోవటం చాలా అవసరం.

తమ్ముడు! సమయం కుదుర్చుకోని యోహాను 13వ అధ్యాయం, చదివి, ధ్యానించి, అన్వయించుకో... తర్వాత ఫోన్ చెయ్యి కృపారావు అంటూ ఫోన్ పెట్టేసింది.

"విద్యార్థి పరిచర్య కాళ్ళు ఎత్తి కూర్చునే పరిచర్య కాదు, కాళ్ళు కడిగే పరిచర్య"

**– యం.గాలెయ్య,**
**భీమవరం.**



# తగ్గింపు హెచ్చింపునకే

దేవుని వాక్యంలో 'వినయాని'కి తగ్గించుకోవడం, దీనమనస్సు అనే మాటలు పర్యాయపదాలుగా వాడబడ్డాయి. లోకంలో ఈ లక్షణాలను కలిగి యుండడం బలహీనతగా చూస్తారు కాని ఇవి దేవుని దృష్టిలో గొప్ప లక్షణాలని బైబిల్ చెబుతుంది.

## 1. వినయం అంటే ఏమిటి?

'వినయం' అంటే మనలను తక్కువగా కాకుండా, మన గురించి తక్కువగా ఆలోచించడం. ఇది దేవుని మరియు ఇతరుల ముందు సౌమ్యతను ప్రదర్శించడం.

## 2. వినయం క్రైస్తవ నడకకు పునాది

దేవుని కిష్టమైన లక్షణాలలో వినయం, దీనత్వం, తగ్గించుకోవడం ప్రాముఖ్యమైనవని బైబిలో చెప్పబడ్డాయి. "మహోన్నతుడగు దేవుడు వినయముగలవారి యొద్ద నివసిస్తానని" చెప్పడం ద్వారా ఈ లక్షణాలకు ప్రాధాన్యత ఇచ్చాడు (యెషయా 57:1, 66:12). అంతేకాకుండా, "యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట వినయమునకు ప్రతిఫలము ఐశ్వర్యమును ఘనతయు జీవమును దానివలన కలుగును" అని సామె 22:4లో చూస్తాం.

మహాదేవుని సన్నిధిలో నివసిస్తూ, దేవుని సార్వభౌమత్వాన్ని మనకంటే ఎక్కువగా ఎరిగి కూడా లూసిఫర్ దేవదూత దేవుని యెదుట తగ్గించుకొని ఉండలేకపోయాడు. విశ్వంలో మొదటి పాపం గర్వమే! ఆ కారణం చేత లూసిఫర్ పరలోకం నుండి బయటకు త్రోయబడ్డాడు. పరలోకంలో వుండే దేవదూతలు, దేవుని పట్ల చూపు గౌరవం, విధేయత, ఆరాధన, తగ్గింపులో నుండే వస్తాయి. "దేవుని గొప్పతనం ఒక వ్యక్తి అర్థం చేసుకునే కొలది, తాను ఎంత చిన్నవాడో, తన ఉనికి ఎంత సూక్ష్మమో గుర్తించగల్గుతాడు". మనపట్ల దేవుని అనంత ప్రేమ, ఆయన చేసిన బలియాగం, చూపించిన కృప ఊహకు అందువు. ఈ దృక్పధమే ఆ వ్యక్తిలో నిజమైన వినయాన్ని, తగ్గింపును కలుగజేస్తుంది.

గర్వం మానవ సంబంధాలకు ప్రధాన శత్రువైతే, వినయం సంబంధాలలో ఐక్యత, అవగాహన మరియు సానుభూతిని పెంపొందిస్తుంది, క్రీస్తులో పాతుకు పోయిన సామరస్యపూర్వకమైన మరియు ప్రేమగల సంఘాన్ని సృష్టిస్తుంది.

### 3. ఆయనే మనకు మాదిరి

“ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి మరణం పొందునంతగా అనగా సిలువ మరణం పొందునంతగా విధేయత చూపినవాడై తన్ను తాను తగ్గించుకొనెను (పిలిప్పీ 2:8). సర్వసృష్టికర్త, సర్వాధికారి, సార్వభౌముడు, సమిపింపరాని తేజస్సులో నివసించువాడు, కోటాను కోట్ల దూతల చేత దివారాత్రులు ‘‘పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు’ అని కొనియాడబడుచున్నవాడు, అత్యున్నత సింహాసనంపైన ఆశీనుడైన ఆ మహోన్నత దేవుడు దేవునితో సమానంగా ఉండే భాగ్యాన్ని ప్రక్కనపెట్టి, పరిమితులు కలిగిన మనుష్యుడుగా మారడం ఊహకు అందని తగ్గింపు.

మనుష్యుడుగా మాత్రమే గాక దాసుని స్వరూపం ధరించుకోవడం ఎంత తగ్గింపు! దేవుని స్వరూపంలో నుండి దాసుని స్వరూపంలోనికి రావడం ద్వారా పోగొట్టుకోడానికి, తగ్గించుకోడానికి తనకు తాను ఇష్టపూర్వకంగా ఎంచుకున్నాడు. ఈ తగ్గింపుకు సాటి వుందా! అదృశ్యుడైన ఆత్మస్వరూపుడు, పరిమితులు గల మానవ శరీరం ధరించి, మానవ పాప పరిహారం కోసం బలిగా అర్పించబడటానికి ఇష్టపడటం అత్యున్నత ప్రేమతో కూడిన తగ్గింపుకు పరాకాష్ట కాదా! సర్వాధికారిగా కాక ఒక పనివానిగా వుండటానికి, పరచర్య చేయడానికే అప్పగించుకోవడంలో ఆయన తగ్గింపును దేనితో పోల్చగలం (మార్కు 10:45). శిష్యుల పాదాలు సహితం కడిగిన దీనత్వం ఆయనది. ఎవరు కోరుకొనని, అవమానకరమైన, భయంకరమైన దేశద్రోహులకు, హంతకులకు, కరుడుగట్టిన నేరస్థులకు వేసే శిక్షను ఎంచుకున్న తగ్గింపు. సమస్త సృష్టిని నోటి మాటలో, తన కనుసైగతో ఆజ్ఞాపించగలిగి కూడా చేతగానివాడిలా, నిస్సహాయుడిగా సిలువకు మేకులతో వ్రేలాడిన తగ్గింపు. అన్యాయపు తీర్పు తీర్చబడినా, నోరు తెరువని సర్వాలోక న్యాయాధిపతి నిస్సహాయుడిగా సిలువకు వ్రేలాడటం, మానవ పాపశిక్ష కొరకు మరణించడం ఊహకందని తగ్గింపు. ఈలాంటి గొప్ప మాదిరిని చూపిన దేవునికి సాగిలపడి ఆరాధించడం తప్ప మరేమి చేయలేము.

### తగ్గింపు పశ్చాత్తాపానికి, క్షమింపబడటానికి, ఆత్మీయ స్వస్థతకు నాంది

“నా పేరు పెట్టబడిన నా ప్రజలు తమ్మును తాము తగ్గించుకొని ప్రార్థన చేసి నన్ను వెదకి తమ చెడుతనమును విడిచిన యెడల ఆకాశము నుండి నేను వారి ప్రార్థన విని, వారి పాపములు క్షమించి వారి దేశాన్ని స్వస్థపరచుదును” (2 దిన 7:14). మనం చేసే చిన్న పాపమైన, పెద్ద పాపమైన దేవునిపై తిరుగుబాటుగా అది గుర్తింపబడుతుంది. తిరుగుబాటు గర్వంలో నుంచి వస్తుంది. విశ్వాసి పాపం చేయడానికి కారణం ఆత్మీయగర్వం. నాకు తెలును, నేను నీతిమంతుడను, పాపం చేయకుండా వుండగలను, నేను ఇతరుల కంటే గొప్పవాడను అనే గర్వం. ఈ గర్వం నుండి వచ్చే పాపాలు (ప్రవర్తన) తోటి విశ్వాసులను గాయపరుస్తాయి. కలహానికి, ద్వేషానికి, అసూయకు కారణమవుతాయి. సంబంధాలను, ఐక్యతను పాడు చేస్తాయి. పరిచర్యను పాడుచేయడానికి సాతానుడు మనలో వున్న గర్వాన్ని, అహాన్ని వాడుకుంటాడు. ఇతరులను క్షమించలేకపోవడానికి, క్షమాపణ అడగలేకపోవడానికి, ప్రేమించలేక పోవడానికి కారణం గర్వం. “అయితే నాశనమునకు ముందు గర్వము నడుస్తుంది, పడిపోవుటకు ముందు అహంకారమైన మనస్సు నడుస్తుంది (సామె 16:18). ఈ పాపం కడుగబడి క్షమింపబడటానికి

గల ఒకే ఒకే మార్గం తగ్గించుకొని పాపం ఒప్పుకోవడం. ఇది హృదయంలో జరిగే తగ్గింపుగా వున్నప్పుడే అది నిజమైన పశ్చాత్తాపంగా ఎంచబడుతుంది. అప్పుడే దేవుడు మన ప్రార్థన విని, మన పాపములను క్షమించి, ఆత్మీయ స్వస్థతను అనుగ్రహిస్తాడు.

**నిజమైన తగ్గింపు**

దేవుడు వ్యక్తిని తన పనికి, పరిచర్యకు వాడుకోవడానికి మొదటి అర్హత తగ్గింపు. దేవుడు నివసించేది కూడా అట్టి వారి దగ్గరే! (యెషయా 67:15) తగ్గించుకోవడం అంత సులభంగా అల వర్చుకునే లక్షణం కాదు. తగ్గించుకోవడానికి మార్గం, అహాన్ని చంపాలి. మౌలికంగా విశ్వాసి తగ్గించుకోవలసింది దేవుని యెదుట. ఆయన యందు భయభక్తులు కలిగియుండడం అంటే, పోలిసును చూచి దొంగ భయపడి వణికినట్లు కాదు. ఆయనను అత్యధికంగా ప్రేమించుట వలన వచ్చే భక్తికో కూడిన ఆరాధన భావం. ఆయనకు వ్యతిరేకంగా ప్రవర్తించడానికి అంగీకరించని మనస్సు. నన్ను ఇంతగా ప్రేమించే, నా కోసం ఇంతగా తగ్గించుకుని తన ప్రాణమును క్రయముగా చెల్లించిన ఆయనను బాధపరచడానికి ఒప్పుకోని భావనతో తగ్గించుకోవడం. క్రీస్తుయేసుకు కల్గిన మనస్సును మనం కూడా కలిగివుంటేనే తగ్గించుకోవడం సాధ్యమవుతుంది. ఆయనను సరిగా అర్థం చేసుకొనని వారు గర్వపడతారు. ఇతరులను తక్కువగా చూస్తారు. ఎప్పుడైతే నిజమైన తగ్గింపు మనలో ఉంటుందో, అప్పుడు...

**1. మనలను మనం దేవుని కళ్ళతో చూసుకోగలం (యాకోబు 4:10):** దేవుని కళ్ళతో మనలను మనం చూసుకొంటే మనం తగ్గించుకుంటాం. దేవుడు తగ్గిన సమయమందు మనలను హెచ్చిస్తాడు.

**2. దేవుని కళ్ళతో ప్రజలను చూడగలం (యోహాను 3:16):** దేవుడ తన ప్రజలను ప్రేమించాడు. అలాగే దేవుని కళ్ళతో ప్రజలను చూచినప్పుడు, మనం కూడా వారిని ప్రేమిస్తాం.


**3. పరిచర్యను దేవుని కళ్ళతో చూడగలం (2 తిమోతి 4:7):** పరిచర్యను దేవుని కళ్ళతో చూస్తే దర్శనంతో పనిచేసి మన పరుగును తుదముట్టిస్తాం.

బాప్తీస్మమిచ్చు యోహాను (యోహాను 3:30) తన యొక్క గుర్తింపు కంటే దేవుని గుర్తింపును, తాను కనబడకుండా దేవుని ఘనపరచడానికి కోరుకున్నాడు. ఆయన హెచ్చవలసిన ఉన్నది. నేను తగ్గవలసి ఉన్నది. ఆయన చెప్పుల వారును విప్పుటకు నేను అర్హుడను కానని తన్ను తాను ఎంతో తగ్గించుకున్నాడు. అదేవిధంగా పాతనిబంధన గ్రంథంలో యోసేపు (ఆది 45:5,7,8). దేవుని సార్వభౌమాధికారాన్ని అర్థం చేసుకొని తలవంచాడు, ఎంతో తగ్గించుకున్నాడు. ఆది 50:19-20లో యోసేపు తగ్గింపులో పరాకాష్టను చూడగలం. మన యుఇయస్ఐ ఫోర్‌ఫాదర్స్, మిషనరీలు, గ్రాడ్యుయేట్స్, సేవకులు ఎంతోమంది తగ్గింపు జీవితాన్ని జీవించి మనకు ఎంతో మాదిరిగా మన యజమానుడైన దేవుని అనుసరించారు.

**ముగింపు**

మన పరిచర్యలో సేవకా నాయకత్వం కలిగి ఉంటూ, మనలను మనం తగ్గించుకుంటూ, ఒకరి నొకరు యోగ్యులమని ఎంచుతూ, నశించిపోతున్న విద్యార్థి లోకాన్ని రక్షిద్దాం. మన దేశానికి ఆత్మీయ స్వస్థతను తీసుకొచ్చే ఆశీర్వాదకారకులంగా ఉందాం. ఆయనే అంతగా తగ్గించుకుంటే, ఆయన మాదిరిని అనుకరిస్తూ, మనలలో ఉన్న గర్వాన్ని సిలువకు అప్పగిద్దాం. సంబంధాలను, పరిచర్యను పాడుచేసే గర్వాన్ని ప్రభువు పాదాల చెంత విడిచిపెడదాం. క్రీస్తునకు కలిగిన ఈ తగ్గించుకునే మనస్సు ఆయన బిడ్డలముగా మనము కలిగి యుందాం. తన్ను తాను తగ్గించుకునేవారు హెచ్చింపబడతారు అనే షరతులతో కూడిన ఆశీర్వదాన్ని పొందుకుందాం.

**– యు. జోసఫ్, ఘట్‌కేసర్ జోన్, హైదరాబాద్**



# మాదిరికరముగా జీవించిన విద్యార్థులు మరియు పట్టుభద్రులు

క్రీస్తుపూర్వం 605 సం॥లో యూదా దేశమును పరిపాలించిన యెహోయాకీము రాజు పాలనలో, బబులోను సామ్రాజ్యాధిపతి నెబుకద్నెజర్ యెరూషలేము మీదికి దండయాత్ర చేశాడు. రాజును బంధించి దేవాలయంలోని విలువైన ఉపకరణ ములను, సంపదను కొల్లగొట్టాడు. దేశంలో ఉన్న పదివేలమంది యువకులు, పరాక్రమవంతులను బబులోనూ దేశంలో రకరకాల పనులు చేయించు కొనుటకు బానిసలుగా తీసుకుపోయాడు.

## పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులు

బానిసలుగా కొనిపోబడిన పదివేల మంది విద్యార్థులకు ఎంసెట్ లెవల్లో ఒక పరీక్ష నిర్వహించారు. ఆ పరీక్షలలో ఇశ్రాయేలు రాజు వంశంలో సౌందర్యవంతులైన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఆ విద్యార్థులు దానియేలు, హనన్యా, మిషాయేలు, అజర్యా. వీరిని రాజు బబులోను విశ్వవిద్యాలయంలో చేర్చుకున్నాడు. ఈ బాలలకు రాజు భుజించే ఆహారము వడ్డించి మూడు సంవత్సరములు కల్దీయుల విద్యను, భాషను, సంస్కృతిని సకల శాస్త్రములను నేర్పమని అస్పెనజు అనే తన నపుంసకుల అధిపతికి ఆజ్ఞాపించాడు. ఆ విద్యార్థుల ప్రార్థనలు ఆలకించిన సర్వశక్తియగు దేవుడు కఠినుడైన రాజుకు మంచి బుద్ధి కలిగించి బానిసలుగా తీసుకురాబడిన వారికి మంచి భోజనం వడ్డించి విశ్వవిద్యాలయంలో చదువుకొనుటకు అవకాశం కలిగించాడు. విద్యను అభ్యసిస్తున్న రోజుల్లో, వారికి బబులోను దేశంలోని దేవతల పేర్లు పెట్టినారు, వస్త్రధారణను మార్చినారు, భాష కాని భాషలో విద్యా బోధన చేసినారు. సంస్కృతి, ఆచారాల విషయంలో ఈ విద్యార్థులు అభ్యంతరము వ్యక్తం చేయలేదు కానీ రాజు భుజించే భోజనం విషయంలో విముఖతను ప్రదర్శించారు.

## పరిశుద్ధతకు ప్రాముఖ్యతనిచ్చిన విద్యార్థులు

ఈ నలుగురు విద్యార్థులలో నాయకుడుగా ఉన్న దానియేలు, దానియేలు 1:8 వాక్య ప్రకారము తమ దేవుని కొరకు పవిత్రుడుగా జీవించాలని విశ్వాసంతో నిర్ణయం చేసుకున్నాడు. దేవుడు కూడ నపుంసకుల అధిపతికి మంచి బుద్ధిని కలిగించాడు. దానియేలు తీసుకున్న నిర్ణయాన్ని బలపరుస్తూ ముగ్గురు స్నేహితులు పరిశుద్ధముగా జీవించాలని నిర్ణయించుకున్నారు. 1 థెస్స 4:7

ప్రకారము, "పరిశుద్ధులగుటకే దేవుడు మనల ను పిలిచిన గాని అపవిత్రులుగా ఉండకు పిల ువలేదు". నిజమే, దానియేలు అతని స్నేహితులు దేవుని కోసం పరిశుద్ధులుగా జీవించుటకు తీర్మానించు కున్నారు. దేవుడు వారి తీర్మానాలను బలపరిచినాడు. హాస్టల్లోని విద్యార్థులందరు రాజు భుజించు భోజనం ఆరగించి విద్యనభ్యసించినారు. కానీ దానియేలు అతని స్నేహితులు మాత్రము శాఖాహార భోజనం తీసికొని విద్యనభ్యసించారు. దేవుని ఎదుట, మనుషులందరి ఎదుట పవిత్రంగా జీవించారు. దేవుని మహిమ పరిచారు.

## కంప్యూటర్ యుగములో పవిత్రత

ప్రస్తుతం మనం కంప్యూటర్ యుగములో నివసిస్తున్నాం. ఈ భయంకరమైన పాపలోకంలో పవిత్రంగా జీవించడం ఎంతో కష్టం. అనుదినము దేవునితో సంబంధం కలిగియుండటం వలన, ఆయన కృప వల్ల మాత్రమే పరిశుద్ధంగా జీవించగలం. ప్రతి ఒక్కరి హస్తములో ఒక చరవాణి ఉంది. ఆ చరవాణిని మంచి కోసము ఉపయోగించవచ్చు, చెడుకోసం ఉపయోగి ంచవచ్చు. మనం ఆ చరవాణిని ఏ విధంగా ఉపయోగిస్తున్నామో ఆలోచిద్దాం. దేవుడు మన నడకను, పడకను, ఆలోచన విధానమును, గమనిస్తున్నాడన్న భయంతో ఆయన కోసం భయంతో పవిత్రంగా జీవించి మన స్నేహితుల మధ్యలో మంచి సాక్షాన్ని నెలకొల్పుదాం. దేవున్ని మహిమపర్చుదాం.

## పరిశోధింపబడిన విద్యార్థులు

పది రోజుల తర్వాత రాజు భుజించే మాంసా హారమును తిని చదివిన విద్యార్థులను, శాఖాహార భోజనం ఆరగించి విద్యను అభ్యసించిన ఆ నలుగురు విద్యార్థులను ఒకరోజు పరీక్షించగా హాస్టల్ విద్యార్థులందరిలో, ఈ నలుగురు విద్యార్థుల ముఖము సౌందర్యముగాను, కలగాను కనబడింది. అప్పుడు నపుంసకుల అధిపతి, రాజు గారికి తెలియకుండా మూడు సంవత్సరములు శాఖాహార భోజనము వడ్డించుటకు తీర్మానించుకొనెను. చాల కష్టతరమైన బాధ్యతను తీసుకున్నాడు. వారు దేవుని కొరకు పవిత్రంగా జీవించారు. వారు విశ్వవిద్యాలయంలో ప్రతి చిన్న విషయంలో పవిత్రంగా జీవించుటకు దేవునిపై



ఆధారపడ్డారు. అందువల్ల ఆ పరీక్షలో విజయం సాధించారు. వాళ్లు హాసల్లో విద్యార్థులందరినీ, మాటల ద్వారా, ఆలోచనలు, జీనవిధానం ద్వారా ప్రభావితం చేశారు. విద్యార్థులుగా మనం కొంతమందినైనా ప్రభావితం చేస్తున్నామా? చేయుటకు ప్రయత్నించాలి.

## పరీక్షింపబడి, పరిశీలించబడి ఉన్నత పదవులు చేసిన పట్టుభద్రులు

బబులోను విశ్వవిద్యాలయంలో మూడు సంవత్సరములు విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులందరికీ నెబుకద్నేజర్ రాజు ఇంటర్వ్యూ నిర్వహించాడు. ఆ ఇంటర్వ్యూలో దానియేలు, అతని స్నేహితులైన హనన్యా, మిషాయేలు, అజర్యా అనువారు మాత్రమే ఎన్నిక చేయబడ్డారు. ఈ నలుగురు విద్యార్థులు బబులోను దేశంలోని శకున గాండ్రు, గారడి విద్య వారి కంటే పదింతలు శ్రేష్టులని తెలియబడింది. దీనికి ప్రాముఖ్యమైన కారణము దేవుడు వారి ప్రార్థన ఆలకించి కల్దీయుల విద్యలోని అన్ని పాఠ్యాంశములలో జ్ఞానం, వివేచన, అనుగ్రహించాడు. బైబిల్ గ్రంథంలో జ్ఞానం ఎక్కడ ఎలా దొరుకుతుందో సామెతలు 2:3-6లో రాయబడింది. దానియేలు అతని స్నేహితులు దేవునిపై ఆధారపడి ప్రార్థించారు, విశ్వాసముంచారు. అందువలన

సకల శాస్త్రములలో తెలివి, వివేచనను దేవుడు వారికి దయచేసాడు. వారు బానిసలుగా కొనిపోబడినా, కఠినుడైన రాజు ఆ నలుగురు విద్యార్థులను సన్మానించి బబులోను దేశంలో,



రాజు ఆస్థానములో ఉన్నతమైన పదవులు ఇచ్చాడు. వారు ఆ పదవుల్లో నమ్మకముగా ఉంటూ దేవుని మహిమ పరిచారు.

విద్యార్థులంగా మనము చదువుతున్న కళాశాలల్లో, విశ్వవిద్యాలయాలల్లో మన చదువు, సాక్ష్య జీవితం ద్వారా దేవునికి మహిమ కలిగించేందుకు ప్రయత్నించాలి. మన ఉద్యోగంలో, నివసించే ప్రదేశంలో నమ్మకముగా పనిచేస్తున్నామా? దేవుని మహిమ పరుస్తున్నామా? వారిలా మనము యదార్థ హృదయం కలిగి జీవించేందుకు ప్రయత్నిద్దాం.

**ముగింపు**

కొలస్సి 2:3 ప్రకారము, "బుద్ధి జ్ఞానములు సర్వసంపదలు దేవునియందే గుప్తములైనవి". యాకోబు 1:5 ప్రకారము, "విశ్వాసముతో జ్ఞానము దయచేయుము" అని దేవుని అడగాలి. దేవుడు తప్పకుండా జ్ఞానము దయచేస్తాడు. దానియేలు అతని స్నేహితుల జీవితాలను పరిశీలిస్తే, వారికి తల్లిదండ్రులు, బంధువులు దూరమయ్యారు, సలహాలు ఇచ్చేవారు, సహాయం చేసేవారు ఎవరు లేరు, భవిష్యత్తు అగమ్య గోచరం. మనకైతే అన్ని అసాధ్యముగా కనబడతాయి కానీ దేవునికి సమస్తము సాధ్యము. ఆ విద్యార్థులు దేవునిపై ఆధారపడి కష్టపడి చదివారు, చక్కని క్రమశిక్షణ అలవర్చుకొన్నారు, దేవుడు అవకాశమిచ్చిన ప్రతిదానిలో విజయం సాధించారు. బబులోను దేశంలో రాజుచే సన్మానించబడి, ఉన్నతమైన ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. దేవుని మహిమ పరిచారు.

ప్రియమైన విద్యార్థులారా, ప్రస్తుత రోజుల్లో మన తల్లిదండ్రులు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. చక్కని ప్రణాళికలు వేసుకొని మంచి కళాశాలలో చేరుస్తున్నారు. ఆ కళాశాలలో మన చదువు, సాక్ష్య జీవితం ఎలా ఉందో ఒకసారి పరిశీలించుకుందాం. చదువు, క్రమశిక్షణ, సాక్ష్య జీవితం విషయాల్లో దానియేలు, హనన్యా, మిషాయేలు, అజార్య అనే విద్యార్థులను మాదిరిగా తీసుకుందాం. మన కళాశాలలు, విశ్వ విద్యాలయాలలో పవిత్రమైన జీవితాలను గడపడం మరియు దేవుని మహిమ పరచడం ద్వారా, మనము వారిలాగే విజయం సాధించగలము.

ఆ విద్యార్థులే చాలా హార్డ్ వర్క్ చేసి పట్టభద్రులైనారు దేశముగాని దేశంలో, దానియేలు నలుగురు రాజుల కాలంలో నమ్మకమైనవాడుగా, మంచి ప్రధానమంత్రిగా దేశమును పరిపాలించాడు. మంచి ప్రార్థన పరుడిగా దేవుని మహిమా పరిచాడు. అతని స్నేహితులు మంచి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్‌గా, ఉద్యోగంలో నమ్మకముగా ఉంటూ కఠినమైన శ్రమలలో దేవునికి సాక్షిగా జీవించారు. మనం యుఐయస్‌ఐ గ్రాడ్యుయేట్స్‌గా, పట్టుభద్రులుగా మన ఉద్యోగంలో, మనకు దేవుడు అప్పగించిన విద్యార్థుల పరిచర్యలో నమ్మకముగా ఉంటూ మనం పనిచేసే చోట ప్రభావితం చేస్తున్నామా లేదా అని ఒకసారి ఆలోచిద్దాం. మాదిరికరమైన పట్టుభద్రులుగా జీవించుటకు ప్రయత్నించుదాం.

– కె.బర్నబాస్, గ్రాడ్యుయేట్, మంచిర్యాల



# జార్జ్ రాబర్ట్ క్రో

## (1924-2007)

## వ్యవహారిక భాషలో అధ్యయన బైబిల్ రూపకర్త

జార్జ్ రాబర్ట్ క్రో 'గ్రేస్ మినిస్ట్రీస్' స్థాపించి వ్యవహారిక భాషలో అధ్యయన బైబిల్ రచించడం ద్వారా భారతదేశంలోని క్రైస్తవ సాహిత్యానికి గొప్ప వారసత్వాన్ని అందించాడు. సాహిత్య పరిచర్య ద్వారా స్థానికంగా అనేకులకు క్రీస్తు ప్రేమ సందేశాన్ని తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి మరువలేనిది.

### క్రీస్తును రక్షకునిగా స్వీకరించుట

జార్జ్ రాబర్ట్ క్రో 1924లో అమెరికాలోని ఓహియోలో జన్మించాడు, కానీ వెస్ట్ వర్జీనియాలోని పర్వత ప్రాంతంలో పెరిగాడు. "బాబ్" అని ముద్దుగా పిలువబడే అతడు రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో ఫ్రాన్స్ దేశంలో మోహరించిన యుఎస్ సైన్యంలో కార్పోరల్‌గా పనిచేశాడు. పూర్వం నాస్తికుడైన బాబ్ క్రో చికాగో విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించి ఆర్ట్స్ డిగ్రీ పొందాడు. క్రైస్తవులకు, దేవుడు లేడని నిరూపించాలనే ఉత్సుకతతో అతను బైబిల్ చదవడం ప్రారంభించాడు కానీ దేవుని ప్రణాళికలు వేరే విధంగా ఉన్నాయి. దేవుడు లేడని నిరూపించాలని ప్రయత్నించిన బాబ్, చివరికి క్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాడు.

గ్రాడ్యుయేషన్ పూర్తయిన వెంటనే బాబ్ వెస్ట్ వర్జీనియాలోని ఒక సంఘానికి పాస్టర్ అయ్యాడు. అతను హడ్సన్ టేలర్, జార్జ్ ముల్లర్ మరియు అమీ కార్మైకేల్ వలె విశ్వాసం ద్వారా క్రీస్తు కొరకు జీవించడం మరియు సేవ చేయడం అనే వారి ఆధ్యాత్మిక సూత్రం ద్వారా బాగా ప్రభావితమయ్యాడు.

## భారతదేశానికి మిషనరీ ప్రయాణం

1952లో బాబ్ క్రో భారతదేశానికి వచ్చాడు. తన మిషనరీ పనిని ప్రారంభించడానికి, అతడు అప్పటి దక్షిణ భారత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల, వేడి మరియు ధూళితో కూడి ఉన్న ఒక గ్రామాన్ని ఎంచుకున్నాడు. ఆ గ్రామంలో మనుషుల కంటే విషసర్పాలు ఎక్కువగా ఉంటాయని ప్రతీతి. వచ్చిన ఆరు నెలల్లోనే బాబ్ ఆంధ్రుల ప్రధాన భాష అయిన తెలుగులో బోధించడం ప్రారంభించాడు. అతడు హిందూ మతం, సంస్కృతిని అధ్యయనం చేయడానికి కూడా గణనీయమైన సమయాన్ని వెచ్చించాడు.

తరువాత ఆంధ్రప్రదేశ్ జంట రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదు-సికింద్రాబాదుకు వెళ్ళాడు. అక్కడ అతడు 'గుడ్ న్యూస్ సెంటర్' అని పిలువబడే స్థానిక చర్చి మరియు 'సికింద్రాబాదు బైబిల్ ఫెలోషిప్' అనే రెండు ఆరాధనా కేంద్రాలను స్థాపించడంలో సహాయపడ్డాడు. బాబ్ క్రో స్థానిక ఐవిసిఎఫ్ (ఇంటర్ వర్సిటీ క్రిస్టియన్ ఫెలోషిప్) మరియు యూత్ ఫర్ క్రైస్ట్ విద్యార్థుల పరిచర్యలో నిమగ్నమయ్యాడు. తరచుగా భారతదేశం అంతటా పర్యటించేవాడు. కన్వెన్షన్లు, శిబిరాలు మరియు సువార్త సమావేశాలలో బోధించేవాడు. ఆయన క్రీస్తు వద్దకు నడిపించిన వారిలో ఇద్దరు ప్రసిద్ధ అంతర్జాతీయ నాయకులు ఉన్నారు.

## బైబిల్ తర్జుమా యొక్క అవసరత


జార్జ్ రాబర్ట్ క్రో మరియు భారతదేశానికి చెందిన అతని సహోద్యోగి కెనడాలోని వాంకోవర్‌లోని రీజెంట్ కాలేజీలో గ్రాడ్యుయేట్ అయిన జీవన్ నాయర్‌తో గ్రేస్ మినిస్ట్రీస్ ప్రారంభమైంది.

తెలుగు ప్రజల మధ్య బాబ్ క్రో చేసిన కృషి వల్ల వ్యవహారిక భాషలోకి బైబిల్ తర్జుమా అయ్యింది. ప్రస్తుత తెలుగు బైబిల్‌లో ఉపయోగించబడిన భాష సామాన్యులు మాట్లాడే భాషకు భిన్నంగా ఉందని గ్రహించాడు. ఈ అసమానతలను సరిదిద్దడానికి ఏదైనా విలువైన పని చేయాలని ఆయన తహతహలాడాడు. తన పరిచర్య, బోధన, రచనా జీవితంలో విరామం లేని స్థితిలో ఉన్నప్పుడు, దాదాపు 100 మిలియన్ల మంది మాట్లాడే సమకాలీన తెలుగులోకి బైబిలును అనువదించాలనే బలమైన పిలుపు వచ్చినప్పుడు ఆయన ఉద్వేగానికి లోనయ్యాడు.

అతడు వెంటనే తన బోధనా పరిచర్యను తగ్గించి, భాషలో ప్రావీణ్యం ఉన్న కొంతమంది భారతీయ స్నేహితుల సలహాలు, సహాయంతో కొన్నేళ్ళకు మాట్లాడే తెలుగు భాషలోకి బైబిలును అనువదించాడు. ఆ రోజుల్లో తెలుగు భాషలో (లేదా భారతదేశంలోని మరే ఇతర భాషలలో) అధ్యయన సాధనాలు, వ్యాఖ్యానాలు, నిఘంటువులు అందుబాటులో లేనప్పటికీ అతను సవాళ్లను అధిగమించి అనువాదాన్ని పూర్తి చేశాడు.

## ఒక స్వదేశీ అధ్యయన బైబిల్

గ్రేస్ మినిస్ట్రీస్ అధ్యయన బైబిలు పాశ్చాత్యుల కొరకు తయారు చేయబడిన అధ్యయన బైబిలు నుండి కాపీ చేయబడలేదు. పాశ్చాత్య దేశాల నేపథ్యం, ఆలోచనా విధానాలకు భిన్నంగా ఉండే భారతీయ పాఠకుల కోసం ప్రత్యేకంగా రాసిన నోట్స్ ఇందులో ఉన్నాయి.




బాబ్ క్రో మరియు జీవన్ నాయర్లు చాలా సంవత్సరాల పాటు మొత్తం బైబిలు గురించి నోట్సు రాయడం, సూచనలను తీసుకోవడం, సమయోచిత సమ్మేళనం చేయడంలో నిమగ్నమయ్యారు. దాదాపు 1000 పేజీల రచనను తెలుగులోకి అనువదించి, భారతదేశ బైబిల్ సొసైటీ సహాయంతో చరిత్రలో మొదటి తెలుగు అధ్యయన బైబిల్‌గా ప్రచురించారు.

1983లో బాబ్ క్రో భారతీయ భాషలలో అధ్యయన బైబిళ్లను ఉత్పత్తి చేసే ఉద్దేశ్యంతో గ్రేస్ మినిస్ట్రీస్ (జిఎమ్) ను స్థాపించాడు. అప్పటి నుండి, జిఎమ్ తెలుగు అధ్యయన బైబిల్ యొక్క 4,00,000 కాపీలు అమ్ముడయ్యాయి మరియు పంపిణీ చేయబడ్డాయి.

"చాలా చర్చిలు ఉన్నాయి, కానీ వాక్యం లోపించింది" అని కొందరు క్రైస్తవులు విమర్శించే వారు. ఈ సవాలును గ్రేస్ మినిస్ట్రీస్ స్వీకరించింది. వారి అధ్యయన బైబిలు ఒక ప్రాముఖ్యమైన ఆధ్యాత్మిక అవసరానికి ప్రతిస్పందన.

100 కోట్ల జనాభాతో భారతదేశం ప్రపంచంలో రెండవ అత్యధిక జనాభా కలిగిన దేశం. చాలామందికి ఇంగ్లీష్ భాష రాదు. చాలామంది ఇంగ్లీషు మాట్లాడే విశ్వాసులు కూడా పాశ్చాత్య దేశాల్లో ప్రచురించబడిన ఖరీదైన అధ్యయన బైబిళ్లను, రెఫరెన్సు పుస్తకాలను కొనుగోలు చేయలేరు. అదనంగా, పెద్ద సంఖ్యలో పాస్టర్లకు మతపరమైన శిక్షణ చాలా తక్కువగా ఉంది. అంతర్జాలంలో కూడా అధ్యయన బైబిలును సులభంగా పొందడం వారికి ఒక అమూల్యమైన వనరు అని చెప్పవచ్చు.

**సజీవ సాక్ష్యం**

వ్యాపారం చేసే ఒక మతపరమైన కుటుంబానికి చెందిన వ్యక్తి క్రీస్తు దగ్గరకు ఎలా వచ్చాడో తెలియజేసే ఈ సాక్ష్యం ద్వారా, వాడుక భాషలో వ్రాయబడిన బైబిల్ యొక్క ప్రాముఖ్యతను మనం చూడవచ్చు. తన విశ్వాసాన్ని పెంపొందించుకోవడంలో సహాయం చేయడానికి ఎవరో ఆయనకు అధ్యయన బైబిలును ఇచ్చారు. ఆ వ్యక్తి ప్రతిరోజూ రాత్రి భోజనానికి ముందు కుటుంబం మొత్తాన్ని పిలిచేవాడు. అధ్యయన బైబిలును చదువుతుండగా కుటుంబ సభ్యులు ఒక్కొక్కరుగా ప్రభువును స్వీకరించి క్రీస్తులో ఎదుగుతున్నారు. క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటిస్తూనే వారు తమ వస్త్ర వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా తమ ప్రాంతంలో ఇది చాలా కష్టమైన, సురక్షితం కాని ఆచారం. వారి దుకాణం గోడలపై, బిల్లులు మరియు క్యారీ బ్యాగులపై లేఖన వచనాలు ముద్రిస్తున్నారు. వారి షాప్‌లో అధ్యయన బైబిలు బహిరంగంగా చదవబడుతుంది. ఇది కస్టమర్ల దృష్టిని రక్షకుడి వైపు ఆకర్షిస్తుంది.

**ముగింపు**

మే 23, 2007న, రాబర్ట్ క్రో తాను బహుగా ప్రేమించిన మరియు చివరి వరకు సేవ చేసిన ప్రభువుతో ఉండటానికి వెళ్ళాడు.


"…. ఆయన సేవ దినములు పూర్తయిన తరువాత ఆయన తన స్వంత యింటికి వెళ్ళాడు" (లూకా 1:24 జియంఇఎస్బి) మరియు దాని ద్వారా (విశ్వాసము) ఆయన చనిపోయినప్పటికీ, ఇప్పటికీ మాట్లాడుతున్నాడు (హెబ్రీ 11:4) అని చెప్పవచ్చు.

అమెరికా తీరాలను వీడి భారత గడ్డపై ఆశీర్వాదంగా మారిన బాబ్ క్రోకు ప్రభువైన యేసుక్రీస్తు ప్రేరణ. లాభాపేక్ష లేని గ్రేస్ మినిస్ట్రీస్ సంస్థ ఆయన వారసత్వంగా నేటికీ కొనసాగుతోంది. నేడు 1,50,000 కంటే ఎక్కువ గ్రేస్ మినిస్ట్రీస్ స్టడీ బైబిల్స్ తెలుగులో ముద్రణలో ఉన్నాయి. డిమాండ్ దృష్ట్యా మరిన్ని ముద్రిస్తున్నారు. లక్షలాదిమంది ప్రజలు మాట్లాడే 14 ప్రధాన భారతీయ భాషల్లో అధ్యయన బైబిళ్లు అత్యవసరంగా అవసరం. ఇంటర్నెట్‌లో కూడా ఈ బైబిల్ ఉచితంగా అందరికీ అందుబాటులో ఉంది.

వాక్యాన్ని సరిగా అర్థం చేసుకోలేకపోతున్న మన తోటి విద్యార్థుల కష్టాన్ని గమనిద్దాం. దేవుని ప్రేమను సంపూర్తిగా అర్థం చేసుకోవడంలోని ఆనందాన్ని వారు పొందగలిగేలా వాడుక భాషలో బైబిల్ చదివేటట్లు వారిని ప్రోత్సహిద్దాం.

**(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల నుండి సేకరించబడినది)**

**–రూత్ వినయ్, ప్రగతినగర్, హైదరాబాద్**



# Identity Crisis

An identity crisis is a period marked by uncertainty and confusion about one's sense of self.

Here's a breakdown of what it entails and why it occurs:

## Understanding Identity Crisis

The concept of identity crisis can be understood within the framework of the Christian faith's teachings on human nature, purpose, and relationship with God.

**Here are some potential problems associated with an identity crisis from a biblical viewpoint:**

1. **Disconnection from God's Design:** According to the Bible, humans are created in the image of God (Genesis 1:27). An identity crisis may involve a disconnection from this fundamental truth, leading individuals to question their inherent worth and purpose as beings created by God for a specific reason.
2. **Loss of Spiritual Identity:** For Christians, their identity is deeply rooted in their relationship with God through Jesus Christ. An identity crisis may result in a loss of spiritual identity, causing individuals to forget or reject their status as beloved children of God, redeemed by Christ's sacrifice (Gal 3:26–28).
3. **Search for Meaning in Worldly Pursuits:** Without a clear understanding of their identity in Christ, individuals may seek meaning and fulfillment in worldly pur-

suits such as wealth, power, relationships, or success. This can lead to emptiness and dissatisfaction, as these pursuits ultimately fail to satisfy the deeper spiritual longing within the human heart (Eccl 2:10–11).

4. **Struggle with Sin and Temptation:** An identity crisis can make individuals vulnerable to the influence of sin and temptation, as they may seek to fill the void or find validation through sinful behaviors or lifestyles. This can lead to spiritual bondage and separation from God (Rom 6:23).
5. **Conflict with God's Will:** When individuals are uncertain about their identity and purpose, they may struggle to discern and follow God's will for their lives. This can result in disobedience, rebellion, or a lack of direction, hindering their spiritual growth and effectiveness in serving God (Prov 3:5–6).
6. **Broken Relationships:** Identity crises can also impact relationships with others, including fellow believers. When individuals are struggling internally, it can affect their ability to love and relate to others in a healthy way, leading to conflicts, misunderstandings, and division within the body of Christ (Eph 4:2–3).
7. **Spiritual Warfare:** The Bible teaches that Christians are engaged in a spiritual battle against the forces of darkness (Eph 6:12). An identity crisis can make individuals more susceptible to spiritual attacks and deception by the enemy, who seeks to undermine their faith and lead them astray from God's truth.

